క్లుప్తంగా

యూరియా పంపిణీ



సొసైటీ కార్యాలయం ఎదుట రైతులు

ఏన్కూరు: ఏన్కూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సోమవారం రైతులకు పోలీస్ పహారాలో 12టన్నుల యూరియా పంపిణీ చేశారు. మండలంలోని రైతులు సొసైటీకి పెద్దెత్తున రావడంతో సిబ్బంది పోలీసులు ఆశ్రయించగా.. రైతులను లైన్‌లో ఉంచి ఒక్కొక్కరికి రెండుకట్టల చొప్పున అందించారు. మిగిలిన 8టన్నుల యూరియాను మంగళవారం పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

తల్లాడ/ఏన్కూరు: రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం తల్లాడ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించి యూరియా పంపిణీ ఎలా చేశారు, ఎంతమందికి యూరియా అందనివారు ఉన్నారని పరిశీలించారు. అదే విధంగా ఏన్కూరులో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఒకవైపు పంటలను కాపాడుకుంటూనే మరోవైపు యూరియా కోసం బారులుతీరి నిలబడాల్సి వస్తుందన్నారు. కేంద్రం, రాష్ట్రంపై కక్ష కట్టి కోత విధిస్తుందన్నారు. నాయకులు రామలింగేశ్వరరావు, వెంకటయ్య, అప్పారావు, ఎలమంచ వెంకటేశ్వర్లు, రేగళ్ల సత్యం, కటికి జగన్నాధరావు, సత్యనారాయణరెడ్డి, రామకృష్ణ, మహేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో జిల్లా అధ్యక్షుడు, నాయకులు

ముదిగొండ: మండలంలోని అయ్యగారిపల్లికి చెందిన 35కుటుంబాలు సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వల్లూరి భద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేడేపల్లి సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



మంగమ్మ (ఫైల్)

మధిర: మధిరలోని బంజారా కాలనీకి చెందిన శతాధిక వృద్ధురాలు రమావత్ మంగమ్మ (101) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. మృతదేహాన్ని ఆమె కుమారుడు రామభక్త సీతయ్య కళాపరిషత్ అధ్యక్షుడు బాబ్లా సహకారంతో ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నారు. ఆమె మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు.

ఎంపీ రవిచంద్ర లేఖకు స్పందించిన రైల్వే మంత్రి

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురం వద్ద ఉన్న 107 రైల్వే గేటుపై ఆర్వోబీ నిర్మించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఈనెల 7న కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రాసిన లేఖకు సానుకూలంగా స్పందించారు. ఆర్వోబీ నిర్మాణంపై పూర్తిస్థాయి నివేదికలను అందించాలని రైల్వే అధికారులను ఆదేశించడంతో.. రామకృష్ణపురం ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఘనంగా స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న సింగరేణి ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని పీవీ నర్సింహారావు సింగరేణి కాలనీలో సోమవారం శ్రీపోచమ్మతల్లి, శ్రీపోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు రవికుమార్ ఆధ్వర్యాన విశేషపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సింగరేణి పీఓ ప్రహ్లాద్, అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫొటోలు.. తీపి గుర్తులు

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



తల్లాడలో కిటికీ వద్ద కూర్చొన్న కోతి



తల్లాడలో మేఘాలు నేల వాలుతున్నట్లుగా తీసిన ఫొటో

తల్లాడ: ఒక్క ఫొటో ఎన్నో మధుర జ్ఞాపకాలు కదలాడుతాయి. సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి. ఒక విషయాన్ని సూటిగా కళ్లకు కట్టినట్లుగా ఫొటో చూపిస్తుంది. కాలం తిరుగుతున్నప్పటికీ ఫొటో చూడగానే ఏళ్లకిందట మధురస్మృతులు మనసులో మెదలవుతాయి. నేడు మంగళవారం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

అద్భుతాలు సృష్టించవచ్చు..

నేటి సమాజంలో ఆదునిక ఫొటో గ్రఫీ అందుబాటులోకొచ్చింది. ఇది ప్రపంచంలో అందరికీ ఉపయోగపడే కళ. అత్యంత ఆదునీకరమైన డిజిటల్ కెమెరాలలో కంటికి కనిపించని అంత్యంత సూక్ష్మ కణాలని, కనిపించే అన్ని రకాలైన వాటిని, కొన్ని లక్షల కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రహాలను కూడా చక్కగా సహజమయిన రంగులలో చిత్రీకరించే వరకు ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. ఫొటోగ్రఫీని కొందరు సరదాగా ఎంచుకుంటే.. మరికొందరు జీవన వృత్తిగా ఎంచుకుంటారు. ఏది ఏమైనా ఫొటో గ్రఫీ అనేది ఒక కళ. ఆ కళను ఎంతగా ప్రదర్శించగల్గితే అంత నైపుణ్యతను ప్రదర్శించవచ్చు, అద్భుతాలు సృష్టించవచ్చు.

– 1839లో ఆగస్టు 19న లూయిస్ డాగ్యురె కెమెరాను కనిపెట్టి అభివృద్ధి చేశారు. ఫొటో మరుపురానిది, చెరిగిపోనిది. ప్రకృతి దగ్గర నుంచి వివిధ శుభకార్యాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఫొటోల ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్ ఫొటోలు వచ్చాయి.

మొబైల్ ఫోన్లలోనే..

మొబైల్ ఫోన్ అందుబాటులో కొచ్చిన తర్వాత ఫొటోలు అందరికీ అందుబాటులో కొచ్చాయి. ఏ దృశ్యాన్నైనా తన చేతిలో ఉన్న మొబైల్‌లో తీయొచ్చు. వెంటనే వాట్సాప్, సోషల్‌మీడియా యాప్స్ ద్వారా పంపవచ్చు. అదే ఇంతకముందైతే.. కెమెరాల్లో రీల్స్, ఆ తర్వాత చిప్ ద్వారా ఫొటోలు తీసే వారు. కానీ నేడు ఫోన్లోనే ఫొటో తీసే వెంటనే చూడడంతో పాటు ఇతరులకు పంపించవచ్చు. అవసరం లేకుంటే డిలీట్ చేసుకోవచ్చు. ఇక ఫంక్షన్లు, విందులు, వినోదాలకు రక రకాల మోడల్ డిజిటల్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. ఫోన్‌లో ఫొటో తీయాలంటే ఎవరికైనా ఇచ్చి తీయించుకోవాలని కానీ ఇప్పుడు అలాకాదు తనఫొటోను తానే సెల్ఫీ తీసుకోవచ్చు. యువత ఈ సెల్ఫీ ఫొటోలపై ఎక్కువ మోజు చూపిస్తున్నారు.

ఫొటోగ్రఫీయే జీవనాధారం..



కెమెరాల ద్వారా అద్భుతమైన ఫొటోలు తీయవచ్చు. మొదట ఆనందం కోసం తీసుకున్న ఫొటోలు.. ప్రస్తుతం ఫొటోగ్రఫీ వృత్తి జీవనాధారమైంది. వృత్తిలో రాణిస్తే ఎన్నో వింతలు, విశేషాలను బంధించవచ్చు. సమయానుకూలంగా వ్యవహరిస్తే సృష్టిలో వర్ణ చిత్రాలను రూపొందించవచ్చు. ప్రకృతి రమణీయత, ఆహ్లాదకర వాతావరణం, సమాజ స్థితిగతులను సైతం ఒక్క ఫొటో ద్వారా చూపించవచ్చు.

– గురజాల నారాయణరావు,
సీనియర్ ఫొటోగ్రాఫర్, తల్లాడ

ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్లు వాడకం మంచిది



ప్యాడ్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

సత్తుపల్లి: మహిళలు, యువతులు ఏ ఇన్వేషన్స్ అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ నెలసరి సమయంలో వాడటం మంచిదని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. స్థానిక చెర్రీస్ రెస్టారెంట్‌లో ఏ ఇన్వేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. అదే విధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా తీసుకొచ్చిన ఆర్గానిక్ శానిటరీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వనితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, ఎంఈఓ రాజేశ్వరరావు, సీడీపీఓ మెహరున్నీసాబేగం, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు సుధారాణి, నర్సింహారెడ్డి, రవి, క్రాంతి, రాధాకృష్ణ, రాజు, సత్యనారాయణ, వాసు, చెన్నారావు, శ్రీనివాసరావు, కమల్‌పాషా పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

కారేపల్లి: ప్రతిసారి బుగ్గవాగు పొంగినప్పుడల్లా...పేరుపల్లి డబుల్‌బెడ్‌రూం కాలనీలోకి వరదనీరు చేరకుండా అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పేరుపల్లి డబుల్‌బెడ్‌రూం కాలనీని ఆయన సందర్శించి, బాధితులతో మాట్లాడారు. కాలనీలోకి వరద రాకుండా గోడ నిర్మించాలని, సమీపంలోని బుగ్గవాగుపై ఫ్లైఓవర్ నిర్మించాలన్నారు.

సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కిరణ్



సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక చెర్రీస్ రెస్టారెంట్లో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా తోట కిరణ్, జమ్ముల రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా యనమాల విజయ్, చీపు గంగాధర్, కోశాధికారులుగా కొవ్వూరు సాంబశివరావు, కాకర్ల జగన్, జాయింట్ సెక్రటరీగా నల్లంటి మోహన్, బండి వేలాద్రి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి సుధాకర్‌లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాదిరాజు సుధాకర్, ఎండి షైబుద్దీన్, భీమిశెట్టి రాము, రామిశెట్టి లక్ష్మణ్‌రావు, చినేని బాలకృష్ణలను నియమించారు. గౌరవ సలహాదారులుగా తడికమళ్ల దేవదానం, నరుకుళ్ల రాము, బల్లెం చిరంజీవిలను నియమించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరావు, బాజీ, మీరా, విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలారాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారావు, కమల్‌పాషా, శ్రీనివాసరావులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పోల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలి

చింతకాని: కేబుల్ ఆపరేటర్లకు పోల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చింతకానిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మధిర నియోజకవర్గం చింతకాని, వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలాల్లోనే విద్యుత్ శాఖాధికారులు పోల్ ట్యాక్స్ చెల్లించాలని కేబుల్ ఆపరేటర్లను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కేబుల్ ఆపరేటర్ల నుంచి వసూలు చేస్తున్న పోల్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం మండల అధ్యక్షుడు మోరెం వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ



గణపతి ఉత్సవాలకు భూమిపూజ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యాన ఈ నెల 27వ నుంచి నిర్వహించే 16వ వాసవీగణపతి నవరాత్రి ఉత్సవాలకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతి పూజ, భూమాత పూజ నిర్వహించారు. నవరాత్రి మండప నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ.. గత 15ఏళ్లుగా అందరి సహకారంతో ఈ ఉత్సవాలను కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కో-చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, గుడిమెట్ల గాంధీ, సత్తిబాబు, ఉమా, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నది పొంగితే చెత్త తరలింపు కష్టమే



జాతీయ రహదారి పక్కనే డంపింగ్ చేస్తున్న చెత్త



నిరుపయోగంగా చెత్త సేకరించే వాహనాలు

వైరా: వైరా మున్సిపాలిటీ ఏర్పడి దాదాపు ఏడేండ్లు అవుతుంది. కానీ మున్సిపాలిటీలో అపరిశుభ్రంగా ఉన్న సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రధానంగా డంపింగ్ యార్డ్ సమస్యల వర్షాకాలంలో తీవ్ర తరమౌతుంది. వైరా రిజర్వాయర్ అలుగులను ఆనుకుని తల్లాడ మండలం కొడవడి మెట్ట రెవిన్యూలో కేటాయించిన డంపింగ్ యార్డ్ కు వెళ్లాలంటే వైరా రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం దాటి అలుగులు ద్వారా రిజర్వాయర్ నీరు బయటుకు వస్తుంది., డంపింగ్ యార్డ్‌కు చెత్త తరలించే వాహనాలు వానకాలం వెళ్లే పరిస్థితి లేదు. జాతీయ రహదారి పై స్టేజి పినపాక హైలెవల్ వంతెన సమీపంలో చెత్తను డంపింగ్ చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి పక్కన వేసిన చెత్త దుర్వాసన వెదజల్లుతుంది. జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు డంపింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

కొట్టుకుపోతున్న పత్తి, వరి పొలాలు

బోనకల్: మండలంలో అకాల వర్షాల వలన వరద తాకిడికి పొలాలు మునగడంతో పాటు కొట్టుకుపోతున్నాయి. దీంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది. చిన్నబీరవల్లి వాగు ఉధృతికి విద్యుత్ స్తంభం విరిగిపడింది. పంటనష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.



చిన్నబీరవల్లిలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన వరిపొలం

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



నాగులవంచ సబ్‌స్టేషన్‌లో విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి, అధికారులు

చింతకాని: నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యుత్‌శాఖ ఎస్ఈ శ్రీనివాసాచారి తెలిపారు. మండలంలోని నాగులవంచ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ముదిగొండ మండలం పమ్మి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఏర్పాటు చేసిన ఇంటర్ లింకింగ్ లైన్‌ను సోమవారం ఆయన చార్జ్ చేసి ప్రారంభించి మాట్లాడారు. పమ్మి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి కొత్తగా 33కేవీ విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డీఈలు నంబూరి రామారావు, నాగేశ్వరరావు, టెక్నికల్ డీఈ బాబురావు, ఏడీఈలు తిలక్, కిరణ్ చక్రవర్తి, ఏఈలు ఉమామహేశ్వరి, చావా శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

కల్లూరు: వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక స్వాగత్ రెస్టారెంట్‌లో తన్నీరు కృష్ణార్జునరావు, పిల్లి నాగమణి, పులి కృష్ణయ్యల అధ్యక్షతన నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, రాష్ట్ర కమిటి సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావులు మాట్లాడారు.

నూతన కమిటీ ఎన్నిక..

వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తన్నీరు కృష్ణార్జునరావు, కార్యదర్శిగా జాజిరి శ్రీనివాసరావు లతో పాటు మరో 19మంది సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చెమట విశ్వనాథం, కువ్వారపు లక్ష్మణరావు, ఎలిగినేని రామారావు, మన్నేపల్లి రామారావు, గాయం తిరుపతిరావు, దోమతొట్టి పుల్లయ్య, రాజనేని మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు..



మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహకు వినతిపత్రం అందిస్తున్న మహిళలు

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వెంగళరావునగర్ కాలనీలో కోతుల బెడద, డ్రెయినేజీ మురుగు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహకు కాలనీ మహిళలు సోమవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో లలిత, మంజుల, జాన్సీ, నూర్జహాన్, నసీమా, సాబిరున్, సఫియా, అస్మా, కామెల పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల చేపట్టాలని..



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ, రైతు సంఘం నాయకులు

కొణిజర్ల: వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతూ.. సీపీఐ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ అరుణ, ఎంపీడీఓ ఉంపేద్రయ్య లకు వినతులు అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ మాట్లాడుతూ.. తనికెళ్లలో ఇద్దరు, గుబ్బగుర్తిలో ఒక బాలుడు డెంగీతో మృతి చెందడం విచారకరమన్నారు. సైడ్ డ్రెయిన్లలో పూడిక తీయించకపోవడంతో నెలలు గడుస్తుందని, దోమలు పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటేశ్వరరావు, సీతారాములు, సీతారాములు, రామయ్య, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలని..



వైరా: వైద్యాధికారి హర్షకు వినతిపత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

వైరా/ఎర్రుపాలెం/తల్లాడ: ఆశ కార్యకర్తల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సీఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, సీఐటీయూ మండల నాయకుడు సగుర్తి సంజీవరావు, మండల కార్యదర్శి షేక్.మస్తాన్, ఆశ వర్కర్ యూనియన్ తల్లాడ మండల అధ్యక్షురాలు తాళ్ల రాణి పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల సమస్యలపై సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వైరా, తల్లాడ, ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీ వైద్యాధికారులు హర్ష, ప్రత్యూష, ప్రశాంత్ లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 19న అన్ని పీహెచ్‌సీ ఎదుట నిర్వహించే ధర్నాలను, అదే విధంగా 25న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు శైలజ రేణుక, దీప, హైమావతి, మహేశ్వరి, లలిత, నీలిమ, ఎం.కృష్ణకుమారి, ధనలక్ష్మి, దేవకరుణ, ఉమాజ్యోతి, వెంకటమ్మ, నంద్రు సుధారాణి, ధనలక్ష్మి, లాల్ బీ, రుక్మిణి విజయకుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

– ప్రజావాణిలో తప్పని తిప్పలు



11.30 గంటలు దాటినా ప్రజావాణికి హాజరుకాని అధికారులు

కొణిజర్ల: ప్రతీ సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు అక్కడకక్కడే పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమానికి అధికారుల హాజరుశాతం దాదాపు తగ్గిపోతుంది. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఫిర్యాదుదారులకు సమాధానం ఇచ్చేందుకు దాదాపు 16శాఖల మండలస్థాయి అధికారులు హాజరు కావాల్సి ఉంటుంది. అయితే సోమవారం ఉదయం 11:30 గంటల వరకు ముఖ్యమైన శాఖల అధికారులు సైతం హాజరు కాలేదు. పలువురు లబ్ధిదారులతో పాటు సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు పలు పార్టీల కార్యకర్తలు సైతం ప్రజావాణికి హాజరు కాగా, కిందిస్థాయి అధికారులతో సమాచారం తెలుసుకున్న ఒకరిద్దరు అధికారులు మొక్కుబడిగా హాజరై.. సంతకం చేసి వెళ్లిపోయారు. మిగిలిన వారు వర్షం సాకుతో రాలేదు. కావున ఉన్నతాధికారులు పర్యవేక్షించి సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరతున్నారు.

పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం



వైరా: సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు, నాయకులు



సత్తుపల్లిరూరల్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



ముదిగొండ: కమలాపురంలో..

వైరా: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. సోమవారం గౌడ కులస్తులు వైరా జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు, నాయకులు సోమవారం పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సత్యనారాయణ, రవీందర్, చంద్రయ్య, కోటయ్య, శ్రీను, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌గౌడ్, వినోద్, వెంకట్‌గౌడ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండల కేంద్రంలోని రింగ్ సెంటర్లో గౌడ సంఘ నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రావుల గోపయ్య గౌడ్, మొక్కా బసవయ్య, కృష్ణార్జున్, ఎస్.సురేష్, ముత్యాల సత్యం, దాసు, రామకృష్ణ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: భారతీయ జనతాపార్టీ సత్తుపల్లిటౌన్ అధ్యక్షుడు బానోత్ విజయ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యాలయంలో సోమవారం పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్తుపల్లిటౌన్ ప్రధాన కార్యదర్శి మంద శివ, జిల్లాకౌన్సిల్ సభ్యులు రాంబాబు, శివ, సాయిచంద్ర పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని ముదిగొండ, కమలాపురం, బాణాపురంలో గౌడ సంఘస్తులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. కమలాపురంలో ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.

బోనకల్: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద సర్ధార్ సర్వాయ్ పాపన్న జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, గౌడ్‌సంఘం నాయకుడు దుర్గారావు, బీపీ నాయక్, మాజీ సర్పంచ్ సైదానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి, రాము గౌడ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.